# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం 18 ఫిబ్రవరి, 2026 | పేజీలు :08





సంక్షేమ పథకాలకు రైతు నమోదు తప్పనిసరి 2



# పాఠ్యాంశాలను ఇన్నోవేటివ్‌గా బోధించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

జడ్పీ, ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**ప్రజాపక్షం/కమలాపూర్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునే విధంగా ఉపాధ్యాయులు సృజనాత్మకంగా బోధించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్ సూచించారు. మంగళవారం కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థుల హాజరు వివరాలు తెలుసుకొని, ముఖ గుర్తింపు విధానంలో హాజరు నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఆరు మరియు పదో తరగతుల తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడి బోధన విధానంపై అభిప్రాయాలు అడిగారు. 'లెట్స్ ఎన్ రిచ్ ఇంగ్లీష్' పాఠ్యాంశ తరువాయి 2లో..





# జహీరాబాద్, ఇంద్రేశం మున్సిపల్ పీఠంపై వీడిన ఉత్కంఠ

జహీరాబాద్‌లో కాంగ్రెస్, ఇంద్రేశంలో బిఆర్ఎస్ కైవసం

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** జహీరాబాద్, ఇంద్రేశం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ కోరం లేని కారణంగా సోమవారం వాయిదా పడింది. తిరిగి మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారు. 15వ వార్డు నుంచి ఎన్నికైన కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ యూనస్ చైర్మన్‌గా, 16వ వార్డు నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎన్నికైన కొత్తకాపు శిరీష్ వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. నూతన పాలకవర్గానికి జహీరాబాద్ ఎంపి సురేష్ షేట్కర్ శుబాకాంక్షలు తెలిపారు. ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్లు మాట్లాడుతూ జహీరాబాద్ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని ఇంద్రేశం మున్సిపాలిటీని బిఆర్ఎస్ కైవసం చేసుకుంది. మంగళవారం



ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరం బండ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 8వ వార్డు కౌన్సిలర్‌కు కుశంగుల ప్రమీల చైర్మన్‌గా బిఆర్ఎస్ పార్టీకి చెందిన 12వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల హరీష్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. నూతన పాలక వర్గానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.



## కంటతడి పెట్టిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

కార్యకర్తలకు సమాధానం చెప్పలేకపోతున్నామని భావోద్వేగానికి గురి 2

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఎమ్మెల్యే అభినందనలు



2

## ఏడుపాయల జాతరలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

కవులకు కళాకారులకు మెట్టినిల్లు మెదక్ జిల్లా

జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు




2

## వృద్ధురాలిపై దాడి

రెండు తులాల పుస్తెలతాడు అపహరణ

లక్ష్మారెడ్డిపల్లిలో ఘటన



4

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఎమ్మెల్యే అభినందనలు

**ప్రజాపక్షం/తొర్రూరు :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్‌గా తూనం శ్రావణ్‌కుమార్, వైస్ చైర్మన్‌గా సోమ రజిని రాజశేఖర్‌లు ఎన్నికయ్యారు. విజయం అనంతరం గెలిచిన అభ్యర్థులను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డిలు అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ తొర్రూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న సందర్భంగా కార్యకర్తలతో కలిసి మాట్లాడుతూ తొర్రూరు ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి నిదర్శనమన్నారు. అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉంచి మద్దతు ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, పట్టణ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ సమర్థవంతంగా పని చేస్తారని అన్నారు. తొర్రూరు పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందుంచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన వార్డు కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కోతుల సమస్యలపై ముందడుగు

### ఎన్నికలలో ఇచ్చిన మాటకి నిలబెట్టుకుంటున్న సర్పంచ్

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** పసర గ్రామాంలో గత కొన్నేళ్లుగా ప్రజలను పెడుతున్న కోతుల సమస్యకు పరిష్కారం చూపించే దిశగా గ్రామ పంచాయతీ చర్యలు ప్రారంభించింది ఎన్నికల సమయంలో ఇచ్చిన హామి మేరకు గ్రామ సర్పంచ్ భూక్య సుమలత ప్రతి వార్డులో ప్రత్యేక బోనులు ఏర్పాటు చేసి కోతులను పట్టే కార్యక్రమాన్ని చేపట్టారు గ్రామంలో కోతుల సంఖ్య పెరగడంతో ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలు ఎత్తుకెళ్లడం చిన్నారులు భయపడే పరిస్థితులు ఏర్పడటం రైతుల పంటలకు నష్టం కలగడం వంటి సమస్యలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు పలు మార్లు సమస్యను ప్రస్తావించినప్పటికి సరైన చర్యలు కనిపించలేదని స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం గ్రామంలోని కోతుల సంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రతి వార్డులో బోనులు ఏర్పాటు చేస్తూ గ్రామ సిబ్బంది పర్యవేక్షణలో కోతులను పట్టుకుని అటవీ ప్రాంతాలకు తరలించేలా చర్యలు కొనసాగనున్నాయి.ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య సుమలత మాట్లాడుతూ గ్రామ ప్రజల భద్రత దృష్ట్యా కోతుల సమస్యను ప్రాధాన్యతగా తీసుకున్నామని అవసరమైతే సంబంధిత అధికారులతో సమన్వయం పెంచి మరిన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. కోతుల బెడదతో ఇబ్బందులు పడుతున్న పసర గ్రామంలో ప్రారంభమైన ఈ కార్యక్రమం ప్రజల్లో ఆశలు నింపుతోంది పూర్తి స్థాయి ఫలితం కోసం అధికారులు గ్రామ పంచాయతీ సమన్వయంతో చర్యలు కొనసాగాలని స్థానికులు కోరుతున్నారు.

# పాఠ్యాంశాలను ఇన్నోవేటివ్‌గా బోధించాలి

(మొదటిపేజి తరువాయి)

బోధనను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల ఆంగ్ల ప్రావీణ్యంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలు విద్యార్థులకు స్పష్టంగా అర్థమవుతున్నాయా అనే విషయాన్ని తెలుసుకున్నారు.ప్రాథమిక పాఠశాలలో కూడా అన్ని తరగతులను పరిశీలించిన కలెక్టర్, ఐదో తరగతి విద్యార్థులతో ఆంగ్లంలో మాట్లాడించి వారి పఠన నైపుణ్యాలను పరీక్షించారు. పాఠశాల ప్రాంగణ పరిశుభ్రత, తాగునీటి సదుపాయాలు, వంటగది మరియు మరుగుదొడ్ల నిర్మాణ స్థితిని పరిశీలించారు. అసంపూర్తిగా, నిరుపయోగంగా ఉన్న నిర్మాణాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, వాటి వివరాలపై రెండు రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని డీఈఓను ఆదేశించారు. క్లాస్‌రూమ్‌లు అందుబాటులో ఉన్నప్పటికీ విద్యార్థులను బయట కూర్చోబెట్టడం సరికాదని హెచ్చరించారు. పాఠశాల వాతావరణం పరిశుభ్రంగా, సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

మధ్యాహ్న భోజన నాణ్యతపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆంగ్ల భాషలో పట్టు సాధించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదాల సరైన ఉచ్చారణ, అర్థ వివరణతో పాటు ఆంగ్ల పదాలను తెలుగులో సరిగ్గా అనువదించి బోధించాలని తెలిపారు. విద్యార్థులు చదివింది అర్థం చేసుకోవడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీఈవో ఎల్. వి.గిరిరాజ్ గౌడ్, తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో గుండె బాబు, ఎంఈఓ శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతరలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**ప్రజాపక్షం/పాపన్నపేట :** కవులకు కళాకారులకు మెట్టినిల్లు మెదక్ జిల్లా అని జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు అన్నారు. ఏడుపాయల జాతరలో మూడు రోజులపాటు తెలంగాణ సంస్కృతిక సారధి ఆధ్వర్యంలో సంస్కృతిక కార్యక్రమాలు కళావేదికపై ఘనంగా నిర్వహించారు. జాతర ఉత్సవాలు ఎంతో వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో కొనసాగాయి. జాతర సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను, సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. స్థానిక కళాకారులు, విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, జానపద గీతాలు, కొలాటం వంటి సంప్రదాయ కళారూపాలు ప్రేక్షకుల మదిని ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా యువతుల బృందం ప్రదర్శించిన సంప్రదాయ నృత్యం అందరినీ ఆకర్షించింది. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ప్రశంసలు అందుకున్నాయి. కళాకారులు సుమలత, శ్యామల, సాయిలు, మదన్, శేఖర్ గౌడ్, మాధవిలు పాడిన పాటలతో భక్తులను ఎంతగానో అలరించాయి. తెలంగాణ రాష్ట్రంలో కళాకారులకు ప్రభుత్వం విశేష ఆదరణ కలిగిస్తుందని అన్నారు. జాతర ఉత్సవాలు భక్తి, సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయన్నారు. జిల్లా పాలనయంత్రణంగా తరపున భద్రతా చర్యలు, తాగునీటి సదుపాయం, పారిశుధ్య ఏర్పాట్లు సమర్థంగా చేపట్టినట్లు భక్తుల నుండి ప్రశంసలు అందుకుంటున్నాయన్నారు. కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం



**ప్రజాపక్షం/జనగామ :** గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు జనగామలోని సిజెఐటి కళాశాలో శిక్షణ నిర్వహించారు. స్టేషన్‌ఘనపూర్, చిల్పూర్, రఘునాథపల్లి, లింగాలఘనపురం, జఫర్‌గడ్ మండలాలకు చెందిన సర్పంచ్‌లు పాల్గొనగా శిక్షణను కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018లోని అంశాలు, సర్పంచ్‌ల విధి విధానాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.గ్రామాల్లో అభివృద్ధి పనులతో పాటు స్థానిక సమస్యలు బాల్య వివాహాలు, డ్రగ్స్, సైబర్ క్రైమ్ తదితర అంశాలపై ఎప్పటికప్పుడు అవగాహన కలిగి అలర్ట్‌గా ఉండాలన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సర్పంచ్‌లే కీలకం అనే విషయాలను మరిచిపోవద్దు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులను సక్రమంగా వినియోగించుకొని, గ్రామాభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ వసంత, డ్రైని డిపిఓ నవీన్, సిజెఐటి ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

# రోడ్లపై ఇష్టారాజ్యంగా నిర్మాణాలు

### ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** పసర గ్రామంలోని మొద్దులగూడెం వెళ్ళే రహదారిలో చౌరస్తాకు సమీపంగా అక్రమంగా వెలుస్తున్న నిర్మాణాలు స్థానిక ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. రోడ్డు పక్కనే ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక శాశ్వత నిర్మాణాల వల్ల వాహన రాకపోకలు తీవ్రంగా అంతరాయం కలుగుతున్నాయని గ్రామస్తులు అంటున్నారు. ప్రధాన రహదారి కావడంతో రోజు వందలాది వాహనాలు ఈ మార్గం ద్వారా ప్రయాణిస్తుంటాయి అయితే రోడ్డు విస్తీర్ణాన్ని ఆక్రమిస్తూ జరుగుతున్న నిర్మాణాల కారణంగా ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా చౌరస్తా వద్ద వాహనదారులు మలుపు తిరిగే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డే సన్నగా మారిపోయింది రెండు వాహనాలు ఎదురెదురుగా వస్తే వేళ్లే పరిస్థితి లేదు అధికారులు వెంటనే స్పందించి ఈ అక్రమ నిర్మాణాలను తొలిగించాలి అని స్థానిక యువకులు పేర్కొన్నారు. స్థానిక ప్రజలు సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి రోడ్డుపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే భవిష్యత్తులో పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశముందని హెచ్చరిస్తున్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ లకవత్ నరసింహ నాయక్ గోవిందరావుపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ములుగు జిల్లా సీనియర్ నాయకులు ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో పిఎస్ ఆర్ గార్డెన్ నందు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు జెడ్పిటిసి మాజీ తుమ్మల హరిబాబు, వెలిశాల స్వరూప, మాజీ ఎంపిటీసి రైతు బంధు మాజీ కో అర్డినేటర్ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు అంబటి వినయ్, పోరిక కిరణ్ కుమార్, పృథ్వీరాజ్, ఉట్ల సోషల్ మీడియా మండల కన్వీనర్ అజ్మీర సురేష్, హనుమంతరావు, టి.శ్రీనివాస్ రావు, చల్వాయి ఉపసర్పంచ్ బూరెటి మధు ఆజ్మీర చందులాల్ మాజీ సర్పంచ్ ఈసం సమ్మయ్య మాజీ సర్పంచ్ మోహన్ రాథోడ్ పసర గ్రామ కమీటి అధ్యక్షులు తాటికొండ శ్రీనివాస చారి నాం పూర్ణచందర్ చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు ముఖ్యదేవ వినయ్ రాణి రమేష్ పసుల భద్రయ్య చెంచు యాకోబ్ ఇంద్రా రెడ్డి, కేదారి కృష్ణారెడ్డి , వెంకట్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు రైతు నమోదు తప్పనిసరి

**ప్రజాపక్షం/జనగామ :** ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, సమర్థవంతంగా, పారదర్శకంగా అందాలంటే రైతు నమోదు తప్పనిసరి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. మంగళవారం వివిద శాఖల అధికారులతో చేపట్టిన టెలికాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 11 అంకెల ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్య భవిష్యత్తులో అన్ని ప్రభుత్వ ప్రయోజనాల పంపిణీకి ప్రధాన ఆధారంగా పనిచేస్తుందన్నారు. రైతు నమోదు వ్యవస్థ ద్వారేఅ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు మరింత పారదర్శకంగా జరగనుందన్నారు. రైతు నమోదు చేయిచుకునే వారు పిఎం కిసాన్, ఎరువుల సబ్సిడిలు, పంట భీమా, వ్యవసాయ రుణాలు, పంటల కొనుగోలు, సమయంలో అందించే మద్దతు వంట పథకాల లబ్ది పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందన్నారు. అందకే ప్రతి రైతు తనపేరును మోదు చేసుకోవాలని ఆ దిశగా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ నమోదు ప్రక్రియలో ఆధార్ వివరాలు, భూ రికారులు, పంట వివరాలు, బ్యాంక్ ఖాతా సమాచారం సేకరించబడిందన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలనాధికారులు దీనిపై దృష్టి పెట్టాలన్నారు. బుధవారం నుండి పది రోజుల పాటు గ్రామాల్లో సమాచారం తెలిపి ఒక ప్రణాళిక ద్వారా ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో జిల్లాకు కేటాయించిన 2.73 కోట్ల యంత్ర పరికరాల పంపిణీకి రైతుల నుండి ధరఖాస్తుల స్వీకరించి వెంటనే వ్యవసాయ పరికరాలు అందించే విధంగా కృషి చేయాలన్నారు.

## మాజీ సర్పంచ్ హరినాథం కాంగ్రెస్ నుండి సస్పెన్షన్



**ప్రజాపక్షం/ములుగు :** ములుగు పట్టణ కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ బండారు హరినాథంని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం పైడాకుల అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీని నష్టం చేసే ఎవరినైనా ఉపేక్షించేది లేదని, కాంగ్రెస్ పార్టీకి నియమ నిబంధనలు అనేవి ఉన్నాయి, నియమ నిబంధనలు ఎవరు ఉల్లంఘించిన తక్షణమే పార్టీ నుండి సస్పెండ్ చేస్తామని, కాంగ్రెస్ పార్టీ మన కుటుంబం లాంటిదని, కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలని చూస్తే, మన కుటుంబాన్ని మనం దెబ్బ తీసినట్టేనని, పార్టీలైన్ ఎవరు అతిక్రమించిన ఉపేక్షించేది లేదని, పార్టీలో ఉంటూ పార్టీని మోసం చేసిన వారు ఎంత పెద్దవారైనా వారిని క్షమించేది లేదన్నారు.

## కంటతడి పెట్టిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

### అరాచక ప్రభుత్వంలో రాజకీయాలు చేయలేం..

**ప్రజాపక్షం/నర్సింహులపేట :** తొర్రూర్ మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో మున్సిపాలిటీలో సోమావారం జరగాల్సిన ఎన్నిక మంగళవారంకు వాయిదా పడింది.ఈ క్రమంలో కాంగ్రెసు, బీఆర్ఎస్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. దీంతో తొర్రూర్‌లో ఎన్నిక సజావుగా సాగెందుకు పోలీసులు 144 సెక్షన్ అమలులోకి తీసుకువచ్చారు. మున్సిపల్ ఎన్నికలో భాగంగా ఎంపీ కడియం కావ్య ఎక్స్ అఫీషియో ఓటు చెల్లదంటూ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును అరెస్టు చేసి మహబుబాబాద్ తరలిస్తుండగా నర్సింహుల పేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకోగా పోలీసులు స్థానిక స్టేషన్‌కు తరలించారు.అక్కడ పోలీసు స్టేషన్ అవరణలో మాజీ మంత్రి దయాకర్ రావు మీడియాతో మాట్లాడారు. కేసీఆర్, దయాకర్‌రావు అంటే ప్రజలకు ఎనలేని అభిమానం ఉందని కానీ ఆ ప్రభుత్వ అరాచకాలు పెరిగిపోతున్నయని తెగించి పని చేసిన కార్యకర్తలకు ఏం సమాధానం చెప్పలేకపోతున్నమని కంటతడి పెట్టారు.కాగా కొంత మంది కార్యకర్తలతో కలసి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత,డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మంత్రిని పోలీసు స్టేషన్‌లో పరామర్శించారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లు నాటినప్పుడే పర్యావరణం,పచ్చదనం సాధ్యమౌతుందని సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా నర్సరీలో చెట్లు పెంచడానికి అవసరమయ్యే ఎరువులు, మట్టిని ప్లాస్టిక్ బ్యాగులలో నింపే కార్యమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లు నాటాలని అన్నారు.పర్యావరణపరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు తమ వంతుగా ఒక మెక్కను నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీజ, కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, వార్డు సభ్యులు గడ్డం స్వామి, పడాల రాజమౌళి, మహ్మద్ పాల్గొన్నారు.

## మాజీ సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ సన్మదిన వేడుకలను బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంపెల్లి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం మడల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ఘణంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేసారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు లింగంపెల్లి శ్రీనివాస్ రావు,మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం కృషి చేసి సాధించిన మహా నాయకుడు కేసిఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, మంథని నియోజకవర్గ ఇంచార్జి గీతా బాయి, యువజన అధ్యక్షుడు ఎండి అలీం ఖాన్, బిఆర్ఎస్ నాయకులు ఆన్కారి ప్రకాష్, పెండ్యాల మనోహర్, తడకల రమేష్, పోత వెంకట స్వామి, మహిళా నాయకురాలు అన్నమనేని అరుణ, ఓడేటి స్వప్న, లింగాల రామయ్య, కురతోట రాకేష్, ఎండి సల్మాన్ ఖాన్, మేసినేని రవిందర్, కూరతోట శ్రీహరి, హసీం, సతీష్, శ్రీనివాస్, మహేష్, నర్సింహ స్వామి, ఇస్తియాక్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మంగపేట :** మండలంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు వేడుకలు బిఅర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుదుముల లక్ష్మీనారాయణ అధ్యర్యంలో మండల కేంద్రం లోని కస్తూరిబా అనాథ ఆశ్రమంలోవృద్ధుల మధ్య కేక్ కట్ చేసి తెలంగాణ ప్రజలకు కెసిఅర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ తోట రమేష్, పూజారి శ్రీనివాస్, ఎగ్గడి అర్జున్, నిమ్మగడ్డ శ్రీనివాస్, చల్లగురుగుల తిరుపతి, పబ్బోజు సత్యనారాయణ చారి, బుట్టో మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి, మూగ రమేష్ పాల్గొన్నారు.



# చైర్మన్, వైస్ చైర్మన్‌లను సన్మానించిన గౌడ సంఘం



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ లను మంగళవారం తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా గెలుపొంది ఇటీవలె చైర్మన్‌గా బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్‌గా అంబాల శ్రీనివాస్‌లు ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గౌడ సంఘం నేతలు వారికి శాలువాలు కప్పి, స్వీట్లు పంచి, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ, చైర్మన్‌గా బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్‌గా అంబాల శ్రీనివాస్‌లు ఎంపిక కావడం హర్షణీయమన్నారు. కష్టపడి పని చేసే వాళ్లకు పదవులు దక్కడం అభినందనీయమన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తూనే, గౌడ సంఘం సమస్యలు కూడా పరిష్కరించేందుకు కృషి చేయాలని చెప్పారు. భూపాలపల్లిలో గౌడ సంఘం కులస్తుల ఆరాధ్య దైవమైన ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణం తో పాటు, గౌడ కులస్తులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి పులి నర్సింగం గౌడ్, గౌరవ అధ్యక్షులు ఏరుకొండ సంపత్ కుమార్ గౌడ్, జిల్లా నాయకులు కొండపాక సాంబయ్య గౌడ్, కంకటి రాజవీరు గౌడ్, తడుక సుధాకర్ గౌడ్, పెరుమాండ్ల తిరుపతి గౌడ్, బుర్ర రమేష్ గౌడ్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, నాగపురి సమ్మయ్య గౌడ్, గైని ఎల్లగౌడ్, సదానందం గౌడ్, జగన్ గౌడ్, రమేష్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గండి చిరంజీవి గౌడ్, కె.వి అశోక్ గౌడ్, చిర్రా అశోక్ గౌడ్, గట్టు రవి గౌడ్, కూనూరు భిక్షపతి గౌడ్, బుర్ర ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని వినియోగించుకోవాలి

**ప్రజాపక్షం/కాటారం:** రైతులు పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరాన్ని వినియోగించుకోవాలని సర్పంచ్ పవిత్ర దేవేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పవిత్ర దేవేందర్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ ఈ సందర్భంగా పశు వైద్యాధికారి ధీరజ్ మాట్లాడుతూ రైతులు పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరాన్ని వినియోగించుకోవాలని అన్నారు. పశువుల ఎదకు వచ్చినప్పుడు కృత్రిమ గర్భధారణ లింగ నిర్ధారిత వీర్యంతో చేయడం వల్ల మేలు జాతి ఆడ దూడలు పుడుతాయని అన్నారు. అనంతరం ధన్వాడ గ్రామ పశు వైద్యాధికారి రమేష్ మాట్లాడుతూ దూడ పుట్టిన గంటలోపు జున్ను పాలు త్రాగించాలని, 24 గంటలలోపు టిటి ఇంజక్షన్ వేయించాలని అన్నారు. దీంతో ధనుర్వాతం రాకుండా నివారించవచ్చని అన్నారు. ప్రతి రైతు కనీసం 10 గుంటల భూమిలో పశు గ్రాంసం సాగు చేయాలని సూచించారు. అనంతరం మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో విఏ రాజశేఖర్, కిషన్, విఏ ప్రకాష్ రెడ్డి, పశు వైద్య సిబ్బంది సుల్తానా బేగం, గోపాల మిత్రులు చిట్యాల శ్రీనివాస్, పశుమిత్ర ఎండి నసీమా బేగం, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చేయాలి

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అభివృద్ధికి పాటు పడాలని జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కోట రాజబాబు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మెన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మెన్ అంబాల శ్రీనివాస్‌లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ అండదండలతో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారంతో భూపాలపల్లి పట్టణాభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉంచడానికి కృషి చేయాలని అన్నారు.

తోటి కౌన్సిలర్లను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుపుకుని ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సల్లూరి సమ్మయ్య, మాజీ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి పాల్గొన్నారు.

# విద్యార్థినులకు బహుమతుల ప్రదానోత్సవం




**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం కళాశాల స్పోర్ట్స్ ఇంచార్జ్ తూర్పాటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసే కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి రామచంద్రం పాల్గొని మాట్లాడుతూ ఈ ఆటల పోటీలు విద్యార్థినులకు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ధైర్యాన్ని ఇస్తాయని,ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా ఆరోగ్యం క్రమశిక్షణ అలవరుస్తారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. భిక్షాలు మాట్లాడుతూ మా యొక్క కళాశాలలో ప్రతి సంవత్సరం వివిధ ఆటల పోటీలలో యూనివర్సిటీ తరపున రాష్ట్రీయ జాతీయ పోటీలలో విద్యార్థినులు పాల్గొంటున్నారని తెలిపారు. మరియు కళాశాల టలో విద్యార్థినులకు త్రో బాల్. బాస్కెట్బాల్, వాలీబాల్, క్రికెట్ ,బ్యాట్మెంటన్, రన్నింగ్ పోటీలను నిర్వహించినట్లు స్పోర్ట్స్ ఇంచార్జ్ వెంకటేష్ తూర్పాటి తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు రిజిస్ట్రార్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అకాడమిక్ కోఆర్డినేటర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ అర్చన, సురేందర్, కిరణ్, వైష్ణవి, యశస్విని, వీణ , దీప్తి, రచన, శ్రీజ, పూర్ణ చందర్, కళాశాల సూపర్డెంట్ వీరు నాయక్, కళాశాల నాన్ టీచింగ్ సిబ్బంది యాదగిరి, సుమన్, సాయి చాగంటి శ్రీనివాస్, జ్యోతి, లావణ్య ,చైతన్య, తాజ్ బాబా మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు. శివ, శ్రీరామ్, భార్గవి తదితరులు కోచులుగా వ్యవహరించారు. ప్రతి ఒక్క ఆటకు ఫైనల్ ఇయర్ విద్యార్థినులు కోఆర్డినేటర్లుగా శివాని, అక్షయ విజయలక్ష్మి , శ్రావ్య, తనిష్క సాహిత్య, శ్రీ హర్షిని అక్షయ, చిన్మయి తదితరులు వ్యవహరించారు.

## కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి బుధవారం వారిని ఎర్రవల్లిలోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందచేసి వారికీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రశాంతంగా పది పరీక్షలు

**ప్రజాపక్షం/జనగామ :** రాబోయే 10వ తరగతి వార్షిక పరీక్షలు సక్రమంగా, పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేటట్లు చీఫ్ సూపరిండెంట్లు , డిపార్ట్‌మెంట్ అధికారులు చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం డిఓ, ఐడిఓసి, సెంటర్ కస్టోడియన్లకు ఓరియంటేషన్ నిర్వయించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. జిల్లాలో పరీక్షల నిర్వాహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ప్రశ్నపత్రాల భద్రత, రవాణా, సీలింగ్, ఆన్‌సీలింగ్, పరీక్షా కేంద్రాల్లో పర్యవేక్షణ, ఫ్లయింగ్ స్కాడ్‌ల సమన్వయం వంటి అంశాలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 6వేల 443 మంది పరీక్షలు వ్రాయనుండగా 39 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎసిజిఈ టి రవికుమార్, డిసిఈబి జి చంద్రబానులకు పలు బాధ్యతలు అప్పగించారు. ఈ సమావేశంలో ఎసిజిఈ, డిసిఈబి కార్యదర్శి, రామరాజు, చీఫ్ సూపరిండెంట్లు, మండలాల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## జనగామ అభివృద్ధికి అహర్నిషలు కష్టపడి పనిచేస్తా

### నూతన చైర్ పర్సన్ కడకంచి బాలమణి



**ప్రజాపక్షం/జనగామ :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారం, ఎంపి చామల కిరన్‌కుమార్‌రెడ్డి, ఇంఛార్జీ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సలహాలు, సూచనలతో జనగామ పట్టణ అభివృద్ధి కోసం ఆహోర్నిషలు కష్టపడి పని చేస్తానని నూతనంగా ఎన్నికైన జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ కడకంచి బాలమణి అన్నారు. మున్సిపల్ ఛైర్ పర్సన్‌గా గెలుపొందిన తరువాత అమె మీడియాతో మాట్లాడారు. తన గెలుపుకోసం అందరు సహకరించారని, బిఆర్ఎస్ డబ్బు రాజకీయం చేసి అక్రమంగా గెలవాలని చూసినా దేవుడు డ్రా పద్దతిలో కూడా తనకే సహకరించాడన్నారు. జనగామ మున్సిపల్ కాంగ్రెస్ పాలనలనే అభివృద్ధి చెందిందని, ఇప్పటికీ అనేక సమస్యలు ఉన్నాయన్నారు. ప్రణాళికబద్ధంగా సమస్యలపై దృష్టి పెట్టి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రధానంగా రోడ్లు, డ్రైనేజీ కాల్వలతో పాటు తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెడతానన్నారు. మున్సిపాల్టీలోని 30 వార్డుల కౌన్సిలర్ల సహకారం, పార్టీ నాయకులు సూచనలతో ముఖ్యమంత్రి ద్వారా అధిక నిధులు తెప్పిస్తానన్నారు. తన గెలుపుకు సమకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

## పల్లా డబ్బు రాజకీయాలు ఇక పనిచేయవు : ప్రశాంత్‌రెడ్డి



**ప్రజాపక్షం/జనగామ :** జనగామ ఎమ్మెల్యేగా అక్రమంగా, దొంగ ఓట్లతో గెలిచిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి డబ్బు రాజకీయాలు ఇక నుండి జనగామలో పని చేయవని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మున్సిపల్ ఎన్నికల్ని తనదైన శైలిలో తన బుజాలపై వేసుకొని పనిచేసిన కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. చైర్ పర్సన్‌గా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎన్నో కుట్రలు చేశారని, అక్రమంగా గెలవడం కోసం విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేశాడన్నారు. తమ క్యాడర్‌ను బయపెట్టడంతో పాటు, డబ్బుల ద్వారా కౌన్సిలర్ల కొనుగోలుకు శ్రీకారం చుట్టాడన్నారు. తమ పార్టీ గుర్తుతో గెలుపొందిన కౌన్సిలర్లను సైతం తనవైపు తిప్పుకునే ప్రయత్నం చేశాడని ఆయన ఎత్తులకు ఎవరు లొంగలేదన్నారు. కాంగ్రెస్ కౌన్సిలర్లతో పాటు మిత్రపక్షమైన సిపిఎం, స్వతంత్ర కౌన్సిలర్లు తమకు సహకరించారన్నారు. జనగామలో డబ్బు రాజకీయాలు నడుస్తాయని పల్లా కలలు కంటున్నారని, ఇక నుండి డబ్బు రాజకీయాలకు ప్రజలు స్వస్తి పలుకుతారన్నారు. ఎన్ని ఎత్తులు, కుయుక్తులు పన్నినా పల్లాకు మున్సిపల్ ఎన్నికల్లో గట్టి గుణపాఠం లభించిందన్నారు.

## వృద్ధురాలిపై దాడి

**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో ఘోరం జరిగింది. ఒంటరిగా ఉన్న వృద్ధురాలిని లక్ష్యంగా చేసుకున్న దుండగుడు ఆమెపై దాడి చేసి మెడలోని బంగారు గొలుసును ఎత్తుకెళ్లాడు. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన ఒద్దుల ప్రమీల అనే వృద్ధురాలు సోమవారం అర్ధరాత్రి సమయంలో బహిర్భూమికి బయటకు వచ్చారు. అదే సమయంలో అక్కడ మాటు వేసిన గుర్తుతెలియని వ్యక్తి ఆమెపై ఒక్కసారిగా దాడి చేశాడు. ఆమె కేకలు వేయకుండా నోటిలో గుడ్డలు కుక్కి, మెడలో ఉన్న సుమారు రెండు తులాల పుస్తెలతాడును బలవంతంగా లాక్కొని పరారయ్యాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు.

## పోచమ్మ స్థలానికి త్వరలోనే హద్దులు



నడికూడ మండల తహసీల్దార్ రాణి

**ప్రజాపక్షం/నడికూడ :** నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామ పోచమ్మ తల్లి గుడి చుట్టూ ఉన్న స్థలాన్ని పరిశీలించిన స్థానిక సర్పంచ్ కొంగంటి తిరుపతి, నడికూడ మండల తహసిల్దార్ రాణి. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు ఇస్తూ, స్థలం కబ్జాకు గురి కావడం పట్ల గ్రామస్తులు తెలుపగానే వెంటనే స్పందించిన తహసిల్దార్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే గుడి ప్రాంగణంలో ఉన్న పూర్తి స్థల వివరాలు తెలుసుకొని సర్వే చేయడం జరుగుతుందని గుడికి కావలసిన స్థలాన్ని త్వరలోనే హద్దులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, వాటికీ కావాల్సిన భూమి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పోచమ్మ గుడి నిర్మాణ కమిటీ సభ్యులు, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరీక్షలపై ఆందోళన చెందవద్దు

డిసిఈబి సెక్రటరీ గారే కృష్ణమూర్తి

**ప్రజాపక్షం/రాయపర్తి :** మండలంలోని ఊకల్, సన్నూరు గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను డిసిఈబి సెక్రటరీ గారే కృష్ణమూర్తి మంగళవారం సందర్శించారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న ప్రీ ఫైనల్ పరీక్షల తీరు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరీక్షలపై ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు. జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులు ఇట్టి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రీ ఫైనల్ పరీక్షలు విద్యార్థులకు ప్రభుత్వం నిర్వహించే పబ్లిక్ పరీక్షలకు దోహదపడతాయని విద్యార్థిని, విద్యార్థులు పరీక్షల నిర్వహణలో ఎలాంటి మానసికమైనటువంటి ఒత్తిడికి గురుకాకుండా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అజ్మీర ఉమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జననాయక్ కర్పూరి ఠాకూర్ స్ఫూర్తితో సమన్యాయం

వరంగల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మైదం జయపాల్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయం కోసం పోరాడిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్ (1924–1988)కు అత్యున్నత పురస్కారం దక్కిందని, ఆయన చేసిన కృషికి గుర్తుగా ఆయన మరణానంతరం ఆయన శత జయంతి సందర్భంగా భారత ప్రభుత్వం భారతరత్న ప్రకటించి గౌరవించిందని, అలాంటి మహనీయుని స్ఫూర్తితో న్యాయవాదులు సమన్యాయం కోసం పోరాటం చేయాలని వరంగల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మైదం జయపాల్ పిలుపునిచ్చారు. వరంగల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన భారత రత్న, జననాయక్ కర్పూరి ఠాకూర్ 38వ వర్ధంతి ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, ఐఎల్‌పిఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ మాట్లాడుతూ భారత అత్యున్నత పురస్కారమైన భారతరత్న గ్రహీతల్లో ఠాకూర్ 49వ వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ మంగళి కులంలో జన్మించిన కర్పూరి ఠాకూర్ యుక్త వయసులో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 26 నెలల పాటు జైలు జీవితం గడిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎల్‌పిఎ వరంగల్ జిల్లా కన్వీనర్ విలాసాగరం సురేందర్ గౌడ్, వరంగల్ బార్ అసోసియేషన్ కోశాధికారి సిరిమల్ల అరుణ, ఐఎల్‌పిఎ నాయకులు దయాల సుధాకర్, బండి మొగిలి, జన్ను పద్మ, గురిమిల్ల రాజు, జన్ను ప్రభాకర్, సురేందర్, ఎగ్గడి సుందర్ రామ్, ఎలమాద్రి రవి, న్యాయవాదులు డాక్టర్ జిలకర శ్రీనివాస్, గంధం శివ, కోటేశ్వరరావు, వేముల రమేష్, బండారి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసాదం ఆత్మ సంతృప్తిని కలిగిస్తుంది



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** పరమశివుని ప్రతిరూపంగా భావించే అన్నప్రసాదం వితరణ మహా శివరాత్రి మరుసటిరోజే చేయడం ఆత్మసంతృప్తిని కల్గించిందని ప్రముఖ న్యాయవాది, సీనియర్ సంఘసేవా సంస్కర్త యరబాటి విశ్వేశ్వర్ రావ్ అన్నారు. మంగళవారం శ్రీ భద్రకాళి వీరభద్ర సేవా సమితి ఆధ్వర్యంలో హనుమకొండలోని బాలసముద్రంలో చేపట్టిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవచేయడమనే కార్యం సంకల్పంతోనే సిద్ధిస్తుందని మాటలతో రాదని చెప్పారు. సీనియర్ పాత్రికేయులు పిన్నా శివకుమార్ సారథ్యంలో ఇంతమంది కలసి చేస్తున్న శుభకార్యం పలువురి ఆకలి తీరుస్తుందని అన్నారు. ఇలాంటి సేవకార్యక్రమాలు నిరంతరం చేపట్టడం వల్ల సమాజంలో శాంతి ఫరిఢ విల్లుతుందని, నవసమాజ నిర్మాణంలో తొలిమెట్టుగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా సుమారు 600 మందికి అన్నదానం చేశారు. వంగర గ్రామస్తులు దివంగత చోల్లేటి భద్రయ్య కమలమ్మ, గ్నార్ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు స్వీట్స్ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, ఉల్లేంగుల మహేష్, యన్ దిలిప్, సత్యనారాయణ రెడ్డి,నారాయణ రెడ్డి, చోల్లేటి, శ్రీధర్, చంద్రశేఖర్, గౌరిశెట్టి ధనుంజయ, పాములపర్తి కేశవ్ కుమార్, దేవునూరి రాధా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కుర్చీ, స్టూళ్లను పాఠశాలకు అందజేసిన నాగరాజు



**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** ఎల్కతుర్తి మండలంలోని వల్లపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మాదంశెట్టి నాగరాజు అనే దాత 10 వేల రూపాయల విలువ గల కుర్చీలు, స్టూళ్లను, పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ బోయినపల్లి మహేష్ పాల్గొని దాత తండ్రి మాదంశెట్టి ఉపేందర్‌ని సన్మానించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ పాఠశాల మౌలిక వసతుల కల్పనకు సహాయం చేసిన దాతలను అభినందించారు, విద్యార్థులు మంచి ప్రణాళికతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలి అని సూచించారు. రాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలకు ఉపాధ్యాయుల మార్గదర్శనంలో సన్నద్ధం కావలి అని చెప్పారు. ఉదయం సాయంత్రం జరిగే ప్రత్యేక తరగతులకు విధిగా హాజరు కావాలి అని చెప్పారు. ప్రత్యేక తరగతులలో పాఠ్యంశాలలోని సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీసి చైర్మన్ నీరజ, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట స్వామి, వెంకట సుహాసిని, పద్మలత, కళ్యాణి, రమాదేవి, శోభారాణి, ప్రేమ్ ప్రసాద్ రావు అఖిల పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌ను సన్మానించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీలో లక్కీ డ్రా పద్ధతిలో చైర్మన్‌గా తునం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్‌గా సోమ రజినీ ఎన్నిక కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తొర్రూరు మున్సిపాలిటీ అబ్జర్వర్లు, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి, కేఆర్ నాగరాజు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నూతన చైర్మన్ తునం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమ రజినీ, వార్డు సభ్యులతో పాటు స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, టిపిసిసి ఉపాధ్యక్షురాలు శ్రీమతి హనుమండ్ల ఝాన్సీ రెడ్డిని ఎమ్మెల్యే నాగరాజు, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి పథంలో తొర్రూరు మున్సిపాలిటీ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కన్నాయిగూడెం :** మండల కేంద్రంలో మంగళవారం భారత రాష్ట్ర సమితి కన్నాయిగూడెం మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు. 72వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఏటూరు గ్రామపంచాయతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కురుసం రమాదేవికి ఘనంగా షాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు, తాజా వార్డు నెంబర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**నడికూడ/ప్రజాపక్షం:** నడికూడ మండల కేంద్రంలో, వరికోల్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. వరికోల్ గ్రామంలోని శ్రీరామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం కేక్ కట్ చేసి స్విట్లు పంపిణి చేశారు. మండల ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, మండల మాజీ వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, హనుమకొండ విద్యార్థి సంఘం విభాగం జిల్లా కో ఆర్డినేటర్ పోచంపల్లి రఘుపతి, వరికోల్ గ్రామ సర్పంచ్ దొగ్గెల కుమారస్వామి, ఉపసర్పంచ్ భుజంగరావు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నందికొండ జయపాల్ రెడ్డి, తిప్పర్తి సాంబశివరెడ్డి,లింగాల తిరుపతి, గూడెం కృష్ణమూర్తి, ప్రశాంత్ రెడ్డి, రావుల కిషన్, ఉపసర్పంచ్ రాసమళ్ళ మల్లికార్జున్, కంకణాల వినయ్, గోనెల్ శరత్, రామ్ చందర్, కిన్నెర మణి, సంఘని వేణు దేవేందర్ రావు, కాందాల అశోక్, కోడెపాక నరేష్, నారగని రాకేష్, మధుకర్ బాబా, శ్రీధర్, తదితర బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వేలేరు :** తెలంగాణ తొలిముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 72వ జన్మదిన వేడుకలు మంగళవారం వేలేరు మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ మండలం ఇన్‌చార్జ్ ఇట్టబోయిన భూపతిరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మరిజె నర్సింగారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంకోసం కృషి చేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పది సంవత్సరాలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన వ్యక్తి కేసిఆర్ అని కొనియాడుతూ రాబోయే రోజులలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మండలాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఇట్టబోయిన భూపతిరాజు, మరిజె నర్సింగారావు, సంపత్, మాధవరెడ్డి, కొయ్యడ మహెందర్, జాని, వెన్నం సంపత్‌రెడ్డి, కళ్యాణ్, రాజు, ఆరీఫ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఎల్కతుర్తి:** తెలంగాణ ఉద్యమ నాయకులు తెలంగాణ సాదికుడు కే.చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా, మంగళవారం ఎల్కతుర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, మాజీ ఎంపీపీ మేకల స్వప్న, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కడారి రాజు, మాజీ మండల అధ్యక్షులు యేల్తూరీ స్వామి, పో రెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగెడ మహేందర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోల్లే మహేందర్, మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్ నేత, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతురీ శంకర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మదార్, వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు మునిగడప లావణ్య, శేషగిరి,మంకని పద్మ, చెరాలు , ఉప సర్పంచులు మేకల బాబు, అంబాల అనిల్, మండల సీనియర్ నాయకులు మదన్, మోహన్ రావు, పిడిశెట్టి రాజు, వేముల శ్రీనివాస్, చదిరం నాగేశ్వర్, చెవుల కొమురయ్య తదితరులు ఉన్నారు.



# గోకర్ణేశ్వర్ ఆలయంలో అన్నదానం

**ప్రజాపక్షం/రేగోడు :** రేగోడు మండల కేంద్రంలోని మంగళవారం అమావాస్య సందర్భంగా శ్రీగోకర్ణేశ్వరుడికి వీర హను మాన్ కు అభిషేకము శ్రీ ఉమా మహేశ్వర స్వామి వ్రతం అర్చన ఆలయం వద్ద మంగళవారం అమావాస్య సందర్భంగా గంగా సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు భజన కార్యక్ర మం చేశారు కార్యక్రమం లో పూజారి మహేష్ భక్తులు పాల్గొన్నారు.

# నెక్కొండలో కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/నెక్కొండ :** భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మ దినాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పేద లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర సాధనలో చంద్రశేఖరరావు చేసిన కృషిని స్మరించారు. రాష్ట్ర అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులు, రైతు సంక్షేమ పథ కాలు అమలులో ఆయన చేసిన దూరదృష్టి తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తీసుకువ చ్చిందని పేర్కొన్నారు. అనంతరం ఆసుప త్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ అందిం చడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిం చారు. పలువురు స్థానిక ప్రజా ప్రతిని ధులు, యువ నాయకులు, కార్యకర్తలు పెద్దయెత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షుడు సంఘని సూదయ్య, నియోజకవర్గ నాయకులు ప్రముఖ న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుంతకల్ సోమయ్య, మాజీ వైస్ ఎంపిపి కర్పూరం శ్రీనివాస్, నాయకులు హరికి షన్, కట్టుకొని నరేందర్ రెడ్డి, కార్మికుల సురేష్ గౌడ్, బండ సత్యనారాయణ రెడ్డి, దేవనబోయిన వీరభద్రం, సుదర్శన్, సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/కొడిపల్లి : మండల కేంద్రమైన కొడిపల్లిలో మంగళవారం మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మ దిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్, సిడిసి మాజీ చైర్మన్ దుర్గా రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమా వేశంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపె ట్టారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా యువత, నాయకులు, బాన్సువాడ మైపాల్ రెడ్డి, అల్మాయిపేట ఎల్లం, కుమ్మరి సతీష్, కొండల్ రెడ్డి రవి యాదవ్, బాకీ సుమ లత, శివానందరెడ్డి, పి.బాలకృష్ణ నాయిని సత్యం గౌడ్, వివిధ గ్రామాల నుండి తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు పాల్గొన్నారు.

# మానుకోట 33వ వార్డులో ఎగిరిన ఎర్రజెండా



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** మహబూబాబాద్ నడిబొ డ్డున 33 వ వార్డులో సంచలన విజయంతో సిపిఐ 33వ వార్డు కౌన్సిలర్ బి.అజయ్ సారధి రెడ్డి (అజ్జన్న) హ్యాట్రిక్ విజయాలను అందుకున్నారు. మూడుసార్లు వేరు వేరు వార్డులలో పోటీ చేసి విజయాలను పుణికిపుచ్చుకున్నారు. 2014లో 23వ వార్డు నుండి, 2020లో 22వ వార్డు నుండి, ప్రస్తుతం 2026లో 33వ వార్డు నుండి వరుస విజ యాలు సాధించడం సిపిఐ అభ్యర్థిగా ప్రత్యేకత సంతరించు కుంది. మహబూబాద్ మున్సిపాలిటీ ఎన్నికలలో ఒంట రిగా సిపిఐ పక్షాన 33వ వార్డులో పోటీ చేసిన బి.అజయ్ సారధి రెడ్డి అక్కడ జరిగిన త్రిముఖ పోటీలో కాంగ్రెస్, టీఆ ర్ఎస్ అభ్యర్థులపై సంచలన విజయాన్ని సాధించారు. మానుకోట మున్సిపాలిటీలో అత్యంత ఆసక్తికరంగా ఎదు రుచూసిన ఈ 33వ వార్డులో అజయ్ గెలుపొందడం ద్వారా ప్రశ్నించే గొంతు నొక్కాలని మున్సిపాలిటీలోకి అడుగుపెట్టకుండా చేసిన కుట్రలు భగ్నం చేసి పక్షాన పోరాడే ప్రజాప్రతినిధిగా కాంగ్రెస్ కుట్రలు ఛేదించి మున్సి పాలిటీలో అడుగుపెట్టడం మహబూబాబాద్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సందర్భంగా అజయ్ మాట్లా డుతూ 33 వ వార్డు అభివృద్ధితో పాటు మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి సమస్యలు అభివృద్ధి కోసం సిపిఐ పక్షాన నిలిచి నిరంతర పోరాటం చేస్తూనే ఇతర అనేక అంశాల మీద సైతం మున్సిపాలిటీలో గళం వినిపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, వ్యాపా రులు పాల్గొన్నారు. ఏది ఏమైనా 33 వార్డులో ప్రశ్నించే గొంతుక కావాలని నిరూపించిన ఓటర్లు అందరికీ అజయ్ సారథిరెడ్డి ధన్యవాదములు తెలియజేశారు.

# మానుకోట సిపిఐ కౌన్సిలర్లకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** సిపిఐ వీరభవన్‌లో జరి గిన కార్యక్రమంలో ఇటీవల మానుకోట మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ మోసాన్ని ఎదుర్కొని స్వతంత్రంగా మూడు కౌన్సిలర్ స్థానాలను గెలుచుకున్న సిపిఐ కౌన్సిలర్ బి.అజయ్ సారధి రెడ్డి, రేషపల్లి నవీన్, నర్రా సంధ్య శ్రావణ్‌లను కురవి తొర్రూర్ మండల పార్టీ నాయకత్వం ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. వార్డుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తు, పట్టణ సమ స్యల పరిష్కారం కోసం బలమైన ప్రజా ఉద్యమాలు నిర్వ హించాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి, రాష్ట్ర మాజీ కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వర్ రావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు బంధు మహేందర్, అబ్దుల్ రషీద్, లక్ష్మన్, బుర్ర సమ్మయ్య నాయకులు ఒమా బిక్షపతి, తురక రమేష్, బుడమ వెంకన్న, దూదికట్ల సారయ్య, కన్నే వెంకన్న బొల్లం ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని జెసికి వినతిపత్రం

సిపిఐ ఎంఎల్ లిబరేషన్
జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాల్లో అగ్నిమాపక కేంద్రం లేకపోవడం వల్ల రైతులు, వ్యాపార వాణిజ్య వర్గాలు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే భూపాలపల్లి జిల్లా కేంద్రం నుండి అగ్ని మాపక కేంద్రం ఈ మూడు మండలాలకు చేరుకోవడం ఆలస్యం అవుతుందని, తద్వారా ధన, ప్రాణ నష్టం సంభవిస్తుందనిఅన్నారు. నిన్నటి రోజున రాఘవరెడ్డి పేట గ్రామానికి చెందిన రైతు గడ్డి కట్టలకు నిప్పుఅంటుకోగా భూపాలపల్లి నుండి అగ్ని మాపక కేంద్రం గ్రామానికి చేరుకునే సరికే అవి అగ్నికి ఆహుతి అయ్యాయని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి మండలంలో అగ్ని మాపక కేంద్రం ఏర్పాటు చేస్తే చిట్యాల, మొగుళ్లపల్లి మండలాలకు సౌకర్యం వంతంగా ఉంటుందని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/వెల్దుర్తి :** బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన వెల్దుర్తి బస్టాండ్ చౌరస్తా వద్ద వెల్దుర్తి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదినం ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి కేసీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు రమేష్ గుప్తా, రమేష్ చందర్ గుప్తా, కృష్ణ గౌడ్, రమేష్ గౌడ్, అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బబ్బురు సత్యనారాయణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం కల్వ కుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదిన వేడుకలను పట్టణ అధ్యక్షులు జనార్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి శుభా కాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు గండ్ర హరీష్ రెడ్డి, కళ్లెపు రఘుపతిరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ సూరీడు, ప్రత్యేక తెలం గాణ రాష్ట్ర సాధకుడు, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్ పార్టీ) వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు, తెలంగాణ జాతిపిత గౌరనీయులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం కేకు కట్ చేసి స్వీట్లు, పండ్లను పంచి బాణాసంచా కాల్చి పెద్ద ఎత్తున సంబురా లను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మం డలం బిఆర్ ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, ఉద్య మకారులు, నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, యూత్ నాయకులు కెసిఆర్ అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.వాస్ ,మామిండ్ల మోహన్‌రెడ్డి , గుమ్మడి వేణు , బొట్ల పవన్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం / నల్లబెల్లి :** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 72 వ జన్మదిన వేడుకను వరంగల్‌జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . మంగళవారం నల్లబెల్లి మండ లంలో కెసిఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు .

# బాధిత కుటుంబానికి అండగా నిలిచిన మిత్రులు



**ప్రజాపక్షం/నెక్కొండ :** నెక్కొండ మండల కేంద్రానికి చెందిన విద్యో దయ హైస్కూల్ 2003–24 బ్యాచ్ మిత్రులు మానవత్వాన్ని చాటుతూ ఆదర్శంగా నిలిచారు. అప్పలరావుపేట నివాసి, తమ బాల్యమిత్రుడు గుజ్జేటి శ్రావణ్ కుమార్ తల్లి గుజ్జేటి యకాంత మర ణించిన నేపథ్యంలో , ఆ కుటుంబం శోక సంద్రంలో ఉన్న వేళ బ్యాచ్ మిత్రులందరూ కలిసి రూ.24,500 ఆర్థిక సహాయాన్ని అందించారు. చిన్ననాటి అనుబంధాన్ని మరవక, కష్టకాలంలో మిత్రుడి కుటుంబానికి అండగా నిలవాలని భావించిన వారు స్వచ్ఛందంగా విరాళాలు సమీకరించి సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహబంధం అనేది కేవలం పాఠ శాల రోజులకే పరిమితం కాకుండా జీవితాంతం కొనసాగుతుందనే సందేహాన్ని ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ సహాయం అందించినట్లు తెలి పారు. వారి ఈ మానవీయ చర్య స్థానికంగా ప్రశంసలు అందు కుంది. ఈ కార్యక్రమంలో సిరిపోతుల సురేష్, యుద్దం అశోక్, పున్నం శ్రావణ్ రెడ్డి, బిల్లా మహేష్, గుండెబోయిన రాజేందర్, హరి కృష్ణ, ముత్తినేని రమేష్, జనగాం అనిల్, కుంట సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా శ్రీ భవాని సహిత గణపేశ్వరుడి గ్రామోత్సవం

పురవీధుల గుండా కొనసాగిన ఊరేగింపు
పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శించుకున్న భక్తులు



**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండలం కేంద్రంలోని కాకతీ యుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళలో శివ కళ్యాణ మహోత్సవం అనంతరం మంగళవారం సాయంత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరుని గ్రామోత్సవం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహిళల కోలాటాల మధ్య ఊరేగింపు నేత్రపర్వంగా కొనసాగింది. ఊరేగింపు మండల కేంద్రం లోని పురవీధుల్లో కొనసాగింది. ఈ సందర్భంగా భక్తులు శ్రీ భవాని సహిత గణపేశ్వరుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్‌లు ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయ అర్చకులు జూల పల్లి నాగరాజు, కార్తిక్ ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజే శారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** మండలంలోని నందిగామ గ్రామంలోని బస్ స్టాప్ వద్ద కేసీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ సాధించిన జాతిపిత కెసి ఆర్ అని కొనియాడారు. తెలంగాణకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. రైతు బంధు రైతు భీమా దళిత బంధు బీడీ కార్మికులకు పింఛన్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, లాంటి పథకాలను ప్రవేశపెట్టి దేశంలోనే నెంబర్ వన్ స్థానాన్ని సంపాదించుకున్న మహా వ్యక్తి కెసిఆర్ అన్నారు. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బిజ్జ సంపత్ కుమార్, సంఘ స్వామి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బాజా తిరుమలయ్య, నాగయ్య, చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత కెసిఆర్

## ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి



**ప్రజాపక్షం / గజ్వేల్ :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత కేసీఆర్ అని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి స్పష్టం చేశారు. బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు గజ్వేల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తో కలిసి ఆయన మాట్లాడారు. తెలంగాణ అస్తిత్వ శిఖరం కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ దేశంలోనే ఆదర్శంగా నిలిపినట్లు గుర్తు చేశారు. ఆయన సంపూర్ణ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో పునంరకితం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్మన్ కల్యాణ్ కార్ నర్సింగరావు, మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, మాజీ జెడ్పిటిసి డాక్టర్ మల్లేశం, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, పట్టణ పార్టీ అధ్యక్షుడు నవాజ్ మీరా, కౌన్సిలర్లు, సర్పంచులు, నాయకులు మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, కౌన్సిలర్లు, కప్ప మమత, గోలి మమత, మురళి, బొగ్గుల స్వప్న, బాపురావు, భవాని, భాగ్యలక్ష్మి, శ్రీధర్, అత్తెల్లి శ్రీను, రమేష్, నాగలక్ష్మి, శ్రీనివాస్, నాగరాజు, జ్యోతి స్వామి, బ్యాగరి ప్రభాకర్, మద్ది రాజిరెడ్డి, రఘుపతి రెడ్డి, రమేష్ గౌడ్, శివ, స్వామి, మల్లేశం, బిమప్ప, అహ్మద్, దశరథ, బాపిరెడ్డి, ఉమర్, కనక గౌడ్, భాను, చందు తదితరులు పాల్గొన్నారు. కాగా మొదటగా కెసిఆర్ జన్మదిన పురస్కరించుకొని పార్టీ శ్రేణులు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.

# మైనంపల్లిని కలిసిన మెదక్ మున్సిపల్ చైర్మన్



**ప్రజాపక్షం మెదక్ :** మెదక్ మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన సందర్భంగా కానుగు రాధిక భుపతి రాజు మంగళవారం మెదక్ ముజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావును ఆయన కుటుంబ సభ్యులను వారి నివాసంలో మద్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాధిక, హన్మంతరావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వీరి వెంట అడ్వకేట్ లక్ష్మ ణ్ ఉన్నారు.

# కారణజన్ముడు కెసిఆర్..

## మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు



**ప్రజాపక్షం/సిద్దిపేట :** కారణజన్ముడు కేసిఆర్ అని అలాంటి మహనీయుడు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజనర్సు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలను మంగళవారం పట్టణంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా పట్టణంలోని సర్వమత ప్రార్థణలో భాగంగా శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో పూజలు నిర్వహించారు.అదే విధంగా మజీద్,చర్చిలల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఇతే హత్ ఫౌండేషన్,రావి చెట్టు హనుమాన్ దేవాలయ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని,రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ జంగిటి కనుక రాజు, పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎఎంసి చైర్మన్ వేణు గోపాల్ రెడ్డి, గుండు భూపేష్, మోహన్ లాల్, సత్యనారాయణ, ఇర్షాద్ హుస్సేన్, ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక దశలోనే అగ్గి తెగులును అరికట్టాలి...

## మండల వ్యవసాయ అధికారి శ్రీనాథ్



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** వరి పైరుకు తీవ్ర నష్టం కలిగించే అగ్గి తెగులను ప్రారంభ దశలోనే గుర్తించి సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా అగ్గి తెగులును అరికట్టవచ్చని సిద్దిపేట అర్బన్ మండల వ్యవసాయ అధికారి బి శ్రీనాథ్ అన్నారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం బక్రిచెప్యాల గ్రామంలోని మెదుదుల నర్సయ్య వరి పొలాన్ని సందర్శించారు. రైతు పోలంలో అగ్గి తెగులును గుర్తించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి వేళ ఉష్ణోగ్రత తక్కువగా ఉండడం,ఆకులపై మంచు ప్రభావం,నత్రజని అధిక వినియోగం వలన వరిపైరుకు అగ్గి తెగులు వ్యాధి సోకుతుందన్నారు. ఆకుల పైన నూలు కండె ఆకారంలో బూడిద రంగు మచ్చల చుట్టూ ఇటుక రంగులో ఉండే అగ్గి తెగులు లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించి నివారించకపోతే తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందన్నారు. వ్యాధి నివారణ కోసం ట్రైసైక్లోజోల్ 120గ్రా.లేదా ట్రిఫ్లాక్సిస్ట్రోబిన్, టెబుకోనజోల్ 90గ్రా.ద్రావణాన్ని లేదా పికాక్సిస్ట్రోబిన్,ట్రైసైక్లాజోల్ 400 మిల్లీ లీటర్ల ద్రావణాన్ని 200లీటర్ల నీటిలో కలిసి పైరుపై పిచికారీ చేయాలని సూచించారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు




**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ జన్మదిన సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి పట్టణంలో ఘనంగా జన్మది వేడుకలు నిర్వహించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి కేసిఆర్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు మళ్లీ '' కారే కావాలని '' కోరుకుంటున్నారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ప్రజాభిప్రాయాన్ని స్పష్టంటా తెలియజేశాయని పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రజల మనస్సులను గెలుచుకుందని పేర్కొన్నారు. పోలీసు అండ ,డబ్బుల ప్రభావంతోనే మున్సిపల్ చైర్మన్ పదవి దక్కిందని ఆరోపించారు. డబ్బుల ప్రభావం ,పోలీసుల అత్యుత్సాహం మధ్య వచ్చిన ప్రజా తీర్పును బిఆర్ఎస్ పార్టీ శిరసావహిస్తుందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన పది మంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే సహకారంతో పట్టణ సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నారని ఇచ్చిన హామీ మేరకు ప్రతి వార్డుకు రూ. 8 కోట్లు మంజూరు చేసే వరకు నిరంతరం పోరాటం కొనాసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఆలోచిస్తున్నారు. కేసిఆర్ తిరిగి రాక ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు హక్కిమ్ ,డాక్టర్ శ్రీహరి, పట్టణ అద్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు ,కార్యదర్శి నర్సింలు ,మాజీ జడ్పీటీసి కొండల్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు చక్రపాణి, మధుసూదన్ రెడ్డి, విఠల్ ,మల్ల గౌడ్, రామప్ప, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్, అంజాద్, యువత అద్యక్షులు , వాజిత్, శ్రవణ్‌రెడ్డి, కౌన్సిలర్లు కొత్తపల్లి, శ్రీకాంత్, జలందర్, లాడే మనిలా మల్లేశం, నక్క మంజులత, నాగరాజ్‌గౌడ్, పొన్న రాజేందర్‌రెడ్డి ,పొన్న దశరథ్ రెడ్డి, శ్రీకాంత్ ,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్, తూప్రాన్ మున్సిపాలిటీలు బిఆర్ఎస్‌కు పట్టం

## రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

**ప్రజాపక్షం / గజ్వేల్ :** కెసిఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి గజ్వేల్, తూప్రాన్ మున్సిపల్ ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టినట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమాన్ని కాంక్షిస్తూ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను ప్రజల ఆశీర్వాదంతో కైవసం చేసుకున్నట్లు స్పష్టం చేశారు. గొప్ప విజయాన్ని అందించిన ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో గెలిచిన కౌన్సిలర్లు పెండింగ్ ప్యాకేజీలను ఇప్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా ఉద్యమనికి తెర లేపుతామని, సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలమైందని, ఈ మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీకి మంచి ఆదరణ లభించిందని చెప్పారు. రాబోయే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలలో గులాబీ జెండా ఎగరవేస్తామని, కాంగ్రెస్ బిజెపి ప్రజలకు చేస్తున్న మోసాలు ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగారావు, మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, మాజీ వైస్ చైర్మన్ జాకియొద్దిన్, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు స్వప్న సురేష్, శ్రీధర్, గోలి మమత, కాముని మురళి, కప్ప మమతా పోచయ్యా, నేతలు రహీం, ప్రతాప్ రెడ్డి, అజీజ్, మద్ది రాజిరెడ్డి, హన్మంత రెడ్డి అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ప్రజాపక్షం మెదక్ :** మెదక్ జిల్లాలో ఫిబ్రవరి 19న మెదక్, 20న నర్సాపూర్ నియోజకవర్గాల్లో నిర్వహించే సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో గిరిజన సంక్షేమ శాఖ అదికారి నీలిమ ఆధ్వర్యంలో బంజారా సంఘం నాయకులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా సంఘం నాయకులు మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లో సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలను ఆహ్వానించుకొని ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వపరంగా చేపట్టవలసిన కార్యక్రమాల పై చర్చించారు. ఈ సమావేశంలో బంజారా గిరిజన సంఘు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లిలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు..

## జనగామ మున్సిపల్ చైర్మన్ పదవి కాంగ్రెస్ కైవసం పట్ల హర్షం..




**ప్రజాపక్షం/కొమురవెల్లి :** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జనగామ జిల్లా మున్సిపల్ చైర్మెన్ పదవిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి టపాసులు కాల్చి సంబరాలను జరుపుకున్నారు. సంధర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన అందిస్తు సంక్షేమం కోసం పాటు పడుతుందని దానికి మద్దతుగా ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు నిదర్శనమని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ప్రత్యే క కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు లింగంపల్లి కనుక రాజు,సార్ల లింగం,చింతల పర్శరాములు,ఏర్పుల రాజు,చెఱుకు రమణారెడ్డి,స్వాములపల్లి రమేష్, ఉప్పల వంశీ,పార్టీ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**పజాపక్షం/ సంగారెడ్డి :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు సదాశివపేట పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్యర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. సదాశివపేట ఎమ్మెల్యే కార్యాలయంలో శివరాజ్ పాటిల్ చింత సాయినాథ్, చింత గోపాల్, తదితర బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో,అభివృద్ధిలో కెసిఆర్ నాయకత్వం చారిత్రాత్మకమని కొనియాడారు. రైతు బంధు, రైతు భీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చారని గుర్తు చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా కెసిఆర్ సేవా స్ఫూర్తిని కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, కార్యదర్శి, వీరేషం, కోడూరు అంజయ్య, చిక్కుల ,మల్లేశం , కౌన్సిలర్లు, సర్పంచులు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** తెలంగాణ రాష్ట్ర సాధకుడు, జాతిపిత, తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు మధుకర్ రెడ్డి, నర్సాపూర్ పట్టణ అధ్యక్షుడు భిక్షపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచుల సంఘం అధ్యక్షులు మధుకర్ రెడ్డి అధ్యక్షుడు భిక్షపతి మాట్లాడుతూ, రాష్ట్రం కోసం నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను, 62 ఏళ్ల కలను సాకారం చేయడమే కాకుండా, తన ప్రాణాలను పణంగా పెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ జాతిపితగా ప్రజల హృదయాల్లో కెసిఆర్ చెరగని స్థానాన్ని సంపాదించుకున్నారు. నా రాష్ట్రం నాకు ముఖ్యం, నా ప్రాణం తెలంగాణ, తెలంగాణకు నీళ్లు రావాలి, నా ప్రజలు బాగుపడాలి.. దాన్ని నేను కళ్లారా చూసి సంతోషపడాలి అన్నదే ఆయన లక్ష్యం. అదే స్ఫూర్తి, పట్టుదలతో ప్రజల ఆశీర్వాదంతో రెండు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తూ మౌలిక సదుపాయాల కల్పన, అద్భుతమైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారు అని కొనియాడారు. రాష్ట్రం ఏర్పడిన పదేళ్లలో తెలంగాణ అద్భుతమైన ప్రగతిని సాధించింది. నిజం నిప్పులాంటిది. అబద్ధాలతో కప్పిపుచ్చాలని చూస్తే దాగదు. కేసీఆర్ సాధించిన ప్రగతి కేంద్రం ప్రకటించిన ఆర్థిక సర్వే నివేదికలతోనే స్పష్టమైంది. ఇప్పటికే కాగ్ రిపోర్ట్, నీతి ఆయోగ్‌తో పాటు అంతర్జాతీయ సంస్థలు కూడా తెలంగాణ అభివృద్ధిని గుర్తించాయి. కేసీఆర్ పాలనపై దుష్ప్రచారం చేసే రాజకీయ నేతలు ఇప్పటికైనా తమ వైఖరి మార్చుకోవాలి అని వారు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల కలలు సాకారం కావాలంటే రాబోయే రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని వారు ఆకాంక్షించారు. భగవంతుడి ఆశీర్వాదంతో ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఉద్యమ సమయం నుంచి నేటి వరకు కేసీఆర్ వెంట ఎలా ఉన్నామో, భవిష్యత్తులో కూడా ఆయన వెంటే ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్, కరుణాకర్, భిక్షపతి భరత్, శ్రీనివాస్ గౌడ్, జీవన్ రెడ్డి, రాకేష్ గౌడ్, ప్రవీణ్ గుప్తా, రవి గౌడ్, శేఖర్, ఆంజనేయులు, రాములు పాల్గొన్నారు.

## గిరిజనతండాల అభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని గిరిజన తండాల అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా అనానరు. మండలంలోని బిక్యతండా పంచాయతీ పరిధిలోని సీత్యతండా, తుక్యతండాలలో మంగళవారం తన సొంత ఖర్చులతో మహేశ్‌గుప్తా మంచినీటి బోర్లను వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కూడా మండలంలోని అన్ని గిరిజన తండాలలో సుమారుగా అన్ని గ్రామాలలో తన సొంత ఖర్చులతో మంచి నీటి బోర్లను వేయించడం జరిగిందని అన్నారు. గిరిజన తండాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లవేళలా అందిస్తానని ఆయన అన్నారు. అడిగిన వెంటనే ఆదనకుండా మంచినీటి బోర్లను వేయించిన మహేశ్‌గుప్తాకు తండా ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయ్‌నాయక్, ఉపసర్పంచ్ దేవరాజ్, సుశీలరవినాయక్. దేవుల, లాలునాయ్, రాజ్‌కుమార్, వేణు, బిక్య, శ్రవణ్, రవీందర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడలో గ్రూప్ 1 ట్రైనీ అధికారుల బృందం పర్యటన



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ఆరుగురు గ్రూప్ 1 శిక్షణ అధికారులు తమ క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా సోమవారం చల్మెడ గ్రామంలో పర్యటించారు. పంచాయతీ రాజ్, పోలీస్, రెవెన్యూ, అగ్రికల్చర్, విద్య, వైద్యం, అంగన్వాడీ మరియు మహిళా సంఘాల పనితీరును గ్రామ స్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ వాన్ అధికారులు రాజ్ కుమార్, సత్య ప్రణవ్, లాతిఫ ఆశా, ఝున్సీ, గాయత్రీ జాకోబ్ అభిషేక్, గ్రామ సర్పంచ్ బొమ్మెన మల్లేష్, ఉపసర్పంచ్ ఆకుల మహేందర్, ఎంపిడిఓ రాజిరెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకట నర్సింహరెడ్డి, వార్డు మెంబెర్స్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రీతి, గ్రామ పాలన అధికారి స్వప్న, ఏఎన్ఎమ్ నిర్మలా, ఏంఎల్ హెచ్ పి సౌజన్య, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్, మహిళా సంఘం సభ్యులు, కార్యదర్శులు మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, ప్రేమ, భాగ్యలక్ష్మి, రాములు, చంద్రహాస్, కారోబార్ రమేష్, ఫీల్డ్ అసిస్టంట్ భిక్షపతి, గ్రామ పంచాయతీ సిబ్బంది, మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన యోధుడు కెసిఆర్

### మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి



**ప్రజాపక్షం /మెదక్ :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ డిప్యూటీ స్పీకర్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షంలు తెలిపారు. అనంతరం పార్టీ శ్రేణులు ఒకరికొకరు కేకు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం అనేక కష్టాలు పడి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రజల కల నెరవేరించిన యోధుడు కేసీఆర్ అని తెలిపారు. 10 సంవత్సరాలు తెలంగాణాలో అన్ని విధాలుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి 29 రాష్ట్రం నుంచి నెంబర్ వన్ స్థాయికి తెచ్చిన ఘనత ఆయనదే అన్నారు. మెదక్ జిల్లా తరపున, బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల తరపున కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కెసిఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని, మనో ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. రాబోయే కాలంలో తెలంగాణలో తప్పకుండా మళ్లీ ముఖ్యమంత్రిగా కెసిఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, సెక్రటరీ కృష్ణ గౌడ్, కౌన్సిలర్లు లలిత, స్వరూప, గంగామణి, ఉదయ్ కుమార్, జుబేర్ అహ్మద్, దీపక్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ లవణ్య రెడ్డి,అంజా గౌడ్ తో పాటు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ సెంటర్‌ను పునరుద్ధరించాలి



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నస్కల్ పాత సొసైటీ ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల సర్పంచులు డీసీవో కరుణాకర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ మేరకు నిజాంపేట మండలం నస్కల్, నగరం, నంద గోకుల్ గ్రామాలకు సొసైటీ లేకపోవడం వల్ల రామాయంపేట సొసైటీ పై ఆధార పడవలసి వస్తుందని తమ సొసైటీ తమకు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నందగోకులం గ్రామ సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డి, నస్కల్ గ్రామ సర్పంచ్ నాతి అంజమ్మ లక్ష్మా గౌడ్, నగరం గ్రామ సర్పంచ్ సుశీల సురేష్, మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు, ఉడెపు కృష్ణ, దేశెట్టి లింగం, లింగం గౌడ్, రవి, ఉపసర్పంచ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈశాన్య గ్రామాలలో బస్సులు నడపాలి



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** గత రెండు సంవత్సరాల నుండి గ్రామాలకు బస్సులు నడపడంలేదని నిజాంపేట మండలం నస్కల్, నందగోకుల్, నగరం గ్రామాల సర్పంచ్‌లు డిఎం కార్యాలయం లో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాల నుండి తమ గ్రామాలకు బస్సు సౌకర్యం లేదని దీంతో గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని వాపోయారు. గ్రామాల బస్సులు నడిపించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు భాను ప్రకాష్ రెడ్డి, సుశీల సురేష్, అంజమ్మ లక్ష్మా గౌడ్, ఉప సర్పంచ్ మ్యాదరి కుమార్, మాజీ ఎంపీటీసీ రవి, ఉడెపు కృష్ణ, పిట్ల రమేష్, చాకలి స్వామి తదితరులు ఉన్నారు.

## ట్రైనీ గ్రూప్ 1 అధికారుల పర్యటన



**ప్రజాపక్షం/పాపన్నపేట :** మండల పరిధిలోని మల్లంపేట్ లో ట్రైనీ గ్రూప్ 1 అధికారులు మంగళవారం పర్యటించారు. గ్రామ స్థాయిలో గ్రామ పరిపాలన,గ్రామ పంచాయతీ పరిపాలన విధానం, మహిళా సంఘాలు, మహిళా సంఘాల పొదుపు, ఉపాధి హామీ, గ్రామ ఆర్థిక వనరులు, గ్రామ స్థాయిలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలు అమలు వాటి తీరు తెన్నులపై అధ్యయనం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ గ్రూప్ 1 అధికారులు విజయ్ కుమార్, ప్రియాంజలి, ఆంజనేయులు, శంతన్ కుమార్ రెడ్డి, ఫహీమిన ఫైజ్,సాయి కమల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీస్‌బాబు తన వ్యక్తి గత క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్‌బాబు మాట్లాడుతూ తెలంగాణ తొలి మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చెంద్రశేఖర్‌రావు సంపూర్ణ ఆయుర్యోగాలతో ఉండాలని వారి సేవలు మళ్లి తెలంగాణ ప్రజలు చూడలని ఎంతగానో ఎదిరి చూస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్క సామాజిక వర్గానికి పని కల్పించి నాయకుడని ఆన్నారు. కరువు కాటకాలు లేకుండ రాష్ట్రంలో ప్రాజెక్టులను ఏర్పాటు చేసి వ్యవసాయ రంగానికి సాగు అందించి తెలంగాణ ను దేశంలో నెంబర్ వన్‌గా చూపించిన నాయకుడని అన్నారు. ఈ లాంటి మహా నాయకుడు మంచి అరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ తిరుపతిరెడ్డి, రజనిరెడ్డి , మాజీ ఎంపిపి , మంగ, లకావత్ మానస, నూతన కౌన్సిలర్లు గాదెసాక రవిందర్, వాలసు ప్రజా, బొల్లిశ్రీను, గడిపె సతీస్‌తో పాటు మాజీ కౌన్సిలర్లు పార్టీ నాయకులు పాల్గోన్నారు.

## దుర్గామాత ఉత్సవాల్లో బండ్ల ఊరేగింపు

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నర్సాపూర్ మండలంలోని పెద్ద చింతకుంట గ్రామంలో శ్రీ దుర్గా మాత ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి ఈ ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఘనంగా బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆ గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో ప్రతి సంవత్సరం శ్రీ దుర్గా మాత ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ మేరకు బండ్ల ఊరేగింపును ఘనంగా నిర్వహించామన్నారు. అంతేగాక మంగళవారం పాచిపండ్లు, బుధవారం రథోత్సవ కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ జాతర ఉత్సవాలకు గ్రామం తో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివకుమార్, ఆంజనేయులు, మల్లేష్ గౌడ్, ప్రభు గౌడ్, యాదవ్ గౌడ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందించేందుకు దరఖాస్తు ఆశిస్తున్నట్లు నర్సాపూర్ మండల ఏవో దీపిక తెలిపారు మంగళవారం ఈ సందర్భంగా ఏవో దీపిక మాట్లాడుతూ, లక్షలోపు లబ్ధి పొందే చిన్న రైతులకు ఎకరాలోపు అంతకంటే ఎక్కువ లబ్ధి పొందే రైతులకు ఎకర పైబడి భూమి ఉండాలని పేర్కొన్నారు. తహాసిల్దార్ ఎంపీడీవో కమిటీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. ఆసక్తి గల రైతులు ఆధార్ కార్డు, పాస్ బుక్, ట్రాక్టర్ ఆర్సి, రెండు పాస్ ఫోటోల తో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## చలో హైదరాబాద్‌కు గీత కార్మికులు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** కల్లుగీత సంఘం ఆధ్వర్యంలో హైదరాబాదులో తలపెట్టిన నిరాహార దీక్షకు మంగళవారం మండల కల్లు గీత కార్మికులు భారీగా తరలి వెళ్లారు. కల్లుగీత కార్మికుల సమస్యల కోసం ప్రభుత్వం బడ్జెట్లో రూ.5000 కోట్లు కేటాయించాలని కోరుతూ ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్న బహిరంగ సభకు మండల పరిధిలోని గడి పెద్దాపూర్ గీత కార్మికులు తో పాటు ఆయా గ్రామాల కార్మికులు భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సాయ గౌడ్, కృష్ణ గౌడ్, సత్యనారాయణ గౌడ్ తదితరులు ఉన్నారు.

## క్రీడాకారులను.. అభినందించిన అధికారులు



**ప్రజాపక్షం/బాల్కొండ :** 14న నిర్వహించిన జిల్లాస్థాయి సిఎం కప్ జిల్లాస్థాయి పోటీలలో బాల్కొండ విద్యార్థులు అత్యంత క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించి జిల్లాస్థాయిలో విజేతలుగా నిలిచినందుకు వారిని ఎంపీడీఓ విజయభాస్కర్‌రెడ్డి, ఎంఈఓ బట్టు రాజేశ్వర్, సూపరింటెండెంట్ రమణ, క్రీడల అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్, కేజీబీవీ ప్రత్యేకాధికారిని భవాని అభినందించారు. జిల్లాస్థాయిలో మండల పేరు ప్రఖ్యాతలు నిలిపినందుకు గర్వంగా ఉందన్నారు. ఈనెల 19 నుంచి 23 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించే రాష్ట్రస్థాయిలో మంచి క్రీడా కౌశలాన్ని నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో ప్రశాంత్‌కుమార్, చందన, శోభ సింధూజ, గణేష్, రాధిక, స్వర్ణలత, సుజాత పాల్గొన్నారు.

## ఎడపల్లిలో కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఎడపల్లి:** తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం, బిఆరెస్ అధినేత కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను మండల బిఆరెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని మంగళ్‌పహాడ్ చౌరస్తాలో, జాన్కంపేట్ గ్రామంలో బిఆరెస్ నా యకులు, బిఆరెస్ మండల అధ్యక్షుడు శ్రీరాం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ సాధకుడు, ఆపర భగీరథుడు మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా జరుపుకున్నామన్నారు. ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు షేక్ జావీద్ బాబా, దశరథ్, సురేష్ గౌడ్, సాధిక్, హైమద్ ఖాన్, వడ్డేపల్లి శ్రీనివాస్, నాగరాజ్, గుంజరి రెడ్డి, మజీద్, అజయ్ గౌడ్, గంగ ప్రసాద్, రాంబాబు, నయిమ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**భీమ్‌గల్ :** రాష్ట్ర అభివృద్ధికిదిశానిర్ధేశం చేసిన మాజీ సిఎం కేసీఆర్ జన్మదినాన్నిపట్టణంలో బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు మంగళవారం నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు అందజేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ చేసిన ఉద్యమం, చూపిన పట్టుదల, నాయకత్వం రాష్ట్ర రాజకీయ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, రైతు సంక్షేమం మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఆయన తీసుకున్న నిర్ణయాలు ప్రజల జీవితాలలో కీలక మార్పులు తీసుకొచ్చాయన్నారు. ఆయన చూపిన అభివృద్ధి మార్గంలో రాష్ట్రం మరింత ముందుకు సాగాలని మళ్లీ కేసీఆర్ అధికా రంలోకి రావలని కోరారు. పార్టీ మండల అధ్యక్షులు దొన్కంటి నర్సయ్య, మాజీ ఎం పీపీ, జడ్పీటీసీ ఆర్మూర్ మహేష్, చౌట్‌పల్లి రవి, ఉపాధి నర్సయ్య, నీలం గంగాధర్, శర్మ నాయక్, బోర్ లింగం, శెవ్వ అశోక్, తుక్కాజీనాయక్, గోపి పాల్గొన్నారు.

# మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవడంలో ఫలించిన ధర్మపురి సంజయ్

### హిందూ ముస్లిం భాయ్‌భాయ్ నినాదం

### ధర్మపురి సంజయ్‌కు శుభాకాంక్షల వెల్లువ



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవడంలో ధర్మపురి సంజయ్ వ్యూహం ఫలించిందని చెప్పాలి. మున్సిపల్ ఎన్నికల్లో, మేయర్ ఎన్నికల్లో వ్యూహాత్మకంగా చాలా బాగా పని చేసిందని ధర్మపురి సంజయ్‌కు శుభాకాంక్షల వెల్లువ ప్రారంభమైంది. ఇది కేవలం ఒక నినాదం మాత్రమే కాదు, నిజామాబాద్ వంటి సున్నితమైన రాజకీయ వాతావరణమున్న నగరంలో ఒక బలమైన రాజకీయ అస్త్రంగా మారింది. మైనార్టీ ఓట్ల ఏకీకరణ నగరంలో దాదాపు 40 శాతంకు పైగా మైనార్టీ ఓట్లున్నాయి. గతంలో ఈ ఓట్లు బీఆర్‌ఎస్, ఎంఐఎం మధ్య చీలిపోయేవి. ఈ విషయాన్ని ముందుగా గమనించి రాజకీయ చతురతతో ధర్మపురి సంజయ్ 'భాయ్ భాయ్' నినాదంతో కాంగ్రెస్ అందరిని కలుపుకుపోయే పార్టీ అనే నమ్మకాన్ని కలిగించారు. దీంతో ముస్లిం ఓటర్లు భారీగా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారని చెప్పాలి. బీజేపీ 'పోలరైజేషన్'కు విరుగుడు బీజేపీ అభ్యర్థులు, నాయకులు హిందూత్వ అజెండాతో ఓట్లను సమీకరించే ప్రయత్నం చేసినప్పుడు, దానికి ప్రతిగా సంజయ్ సామరస్య పూర్వక రాజకీయాలను తెరపైకి తెచ్చారు. ఈ నినాదంతో హిందూ ఓటర్లలోని సెక్యులర్ వర్గాలు, మైనార్టీలు కాంగ్రెస్ గొడుగు కిందకు చేరారు. ఇది విభజన రాజకీయాల కంటే అభివృద్ధి, ఐక్యత ముఖ్యమనే సందేశాన్ని ప్రజల్లోకి పంపింది. ఎంఐఎంతో దోస్తికి పునాది మేయర్ పీఠం దక్కించుకోవడానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ లేని సమయంలో, ఎంఐఎం మద్దతు తప్పనిసరి అయింది. ఎన్నికల స్టంట్‌లో భాగంగా ఒకానొక సమయంలో రాష్ట్రం అధిష్టానంలో ఒకరిద్దరు పెద్దలు సైతం ఎంఐఎం మతతత్వ పార్టీ అంటూ మాట్లాడిన సంజయ్ ముందు నుంచే బాయ్ బాయ్ నినాదం సాగడంతో నిజామాబాద్‌లో ఎన్నికల తర్వాత ఎంఐఎంతో చేతులు కలపటడం రాజకీయంగా పెద్ద విమర్శలకు తావివ్వకుండా సులభమైందని జిల్లా ప్రజలు సంజయ్ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. డి.శ్రీనివాస్(డిఎస్) వారసత్వ కొనసాగింపు ఆయన తండ్రి డి.శ్రీనివాస్ సైతం నిజామాబాద్‌లో అన్ని వర్గాలను కలుపుకుపోయే నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు సంజయ్ అదే పంథాను అనుసరించడంతో పాత తరం ఓటర్లు కూడా ఆయనను అనుసరించారు. పార్టీని ఆదరించారు. మేయర్‌గా ఉమారాణి, డిప్యూటీ మేయర్‌గా సల్మా తహసీన్ గెలవటంతో ధర్మపురి సంజయ్ వ్యూహంపై మరోసారి చర్చ జిల్లాలో కొనసాగింది. మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలు పూర్తిస్థాయిలో సంజయ్‌కు అప్పగించి ఉంటే మ్యాజిక్ ఫిగర్ కాంగ్రెస్‌కు దక్కి అవకాశాలుండేవని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# నిర్మల్ కవి డా.బి.వెంకట్‌కు జాతీయ పురస్కారం..



**ప్రజాపక్షం/నిర్మల్ కలెక్టరేట్ :** ప్రముఖ పద్యకవి,మల్లినాథసూరి కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ బి.వెంకట్‌కు జాతీయ స్థాయిలో ''శ్రీకృష్ణదేవరాయ సేవారత్న'' పురస్కారానికి ఎంపికయ్యారు.సాహిత్య,సామాజిక,ఆధ్యాత్మిక రంగాల్లో ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందజేశారు.వైఎస్ఆర్ కడప జిల్లా బ్రహ్మంగారి మఠం వద్ద రాయల భవన విజయం సాహిత్య వేదిక,శ్రీకృష్ణదేవరాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాయల జయంతి ఉత్సవాల్లో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు.శ్రీ అచలానంద ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విరజానంద స్వామి,ఇతర ప్రముఖుల చేతు మీదుగా ఈ సన్మానం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన కవి సమ్మేళనానికి వెంకట్ అధ్యక్షత వహించి,రాయల సాహిత్య వైభవంపై తన పద్యాలతో అలరించారు.వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కవులు,ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని వెంకట్‌ను అభినందించారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించిన డిగ్రీ విద్యార్థులు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రం లోని నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాలను మంగళవారం సందర్శించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుధాకర్ తెలిపారు.జంతుశాస్త్ర విభాగం అధిపతి ఏ నరేందర్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సివి శారద,డాక్టర్లు వి.శ్రీనివాస్,అనిల్ జోషేప్,మనోజ్ కుమార్(అనాటమీ విభాగం)బృందం విద్యార్థులకు మానవ శరీర అంతర్నిర్మాణం గురించి కూలంకషంగా వివరించారు.మానవ శరీరంలోని అన్ని విభాగాల గురించి,వాటి పనితీరును వైద్యులు విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు.అధికంగా కొన్ని రకాల మందులు వాడితే శరీరంలోని భాగాలు ఎలా చెడిపోతాయోనని విద్యార్థులకు వైద్యులు తెలిపారు.వ్యాధులు వచ్చినప్పుడు ఏ మందులు వాడితే పూర్తిగా నేయమవుతుందో విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుధాకర్,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ యు.గంగాధర్,అర్గుల నరేందర్,నుస్రత్,ఏవి రెడ్డి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉన్నత చదువులు చదివి రాణించాలి

### సర్పంచ్ గెంటే అలేఖ్య శ్రీనివాస్

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఉన్నత చదువులు చదువుతూ విద్యార్థులు తమ లక్ష్యం వైపు అడుగులు వేస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఠాణాకలాన్ సర్పంచ్ గెంటే అలేఖ్య శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్ రవి లు పాల్గొని, మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాలలో ఉండే క్రమ శిక్షణ జీవితంలో కూడా అలవర్చుకొని దేశానికి మార్గదర్శనం కావాలని సూచించారు. తాము సైతం ఇదే పాఠశాలలో చదివి ఉన్నత స్థానంలో నిలిచామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా

### ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** తొర్రూరు మున్సిపల్ ఎన్నికలలో చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్ల గెలుపుకోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు, నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తొర్రూరు మున్సిపాలిటి చైర్మన్‌గా శ్రవణ్, వైస్ చైర్మన్ రజని ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను ఆమె ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పగటి కలలు కనే లోపట చైర్మన్, వైస్ చైర్మన్ కాంగ్రెస్ ప్రభుత్వం కైవసం చేసుకుందని, వెన్నుపోటు రాజకీయాలు ఇప్పటికైనా వారు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ మంజుల భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రి చేసుకోవాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** రైతులు తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రి చేసుకోవాలని తహశీల్దార్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ ఆదేశాల మేరకు మండల లెవల్ కో ఆర్డినేటర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కావున మండలంలోని ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రిని 15రోజుల లోపు పూర్తి చేయాలన్నారు. దీంతో వారికి కేంద్ర ప్రభుత్వ పథకాలు లబ్ది చేకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, పంచాయితి సెక్రటరీ, ఏఈవోలు పాల్గొన్నారు

# భూమి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని చిన్నరామన్ చర్ల రెవెన్యూ సర్వే 174లో అసైన్డ్ పట్టా ఆక్రమణ కబ్జాపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌కు బాధితులు ఫిర్యాదు చేశారు. బచ్చన్నపేట గ్రామానికి చెందిన బాధితులు కారె ప్రకాశ్, కర్రె రామయ్య మాట్లాడుతూ తమకు సంబంధించిన చిన్నరామన్ చర్ల రెవెన్యూ గోపాల్ నగర్ సర్వే నం. 174లో ఏ.101 గుంటలు భూమి కారె ప్రకాశ్‌కు ఉందన్నారు. కర్రె రామయ్యకు 174 సర్వే నంబర్‌లో ఏ.100 భూమి పట్టా గలదన్నారు. తమతో పాటు గతంలో 21 మందికి అసైన్డ్ పట్టాలు ఇందిరాగాంధీ హయాంలో ఇవ్వడం జరిగిందన్నారు. ఇటీవల కొందరు ఆక్రమణ దారులు మేము హైధరాబాద్‌లో ఉండడం చూసి అక్రమంగా కాంపౌండ్ చేసి ఇల్లు నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ఈ విషయంలో క్షేత్రస్థాయిలో విచారణ చేసి, ఆక్రమణదారులపై చర్యలు తీసుకుని నిరుపేదలమైన తమకు న్యాయం చేయాలని కోరారు.

# రెండోసారి వాయిదా..

# తదుపరి నిర్ణయం ఎన్నికల కమిషన్‌దే..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ పరుసగా రెండో రోజు కూడా వాయిదా పడింది.నిన్న కోరం లేక వాయిదా పడిన ఈ ఎన్నికలు,నేడు కూడా అదే పరిస్థితి తలెత్తడంతో నిర్వహించడం సాధ్యపడలేదు.ఈ పరిణామాలపై మున్సిపల్ ప్రత్యేక అధికారి జీవరత్నం కీలక ప్రకటన చేశారు.

**ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు:** ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ నిర్ణీత సంఖ్యలో సభ్యులు హాజరుకాకపోవడంతో ప్రక్రియ స్తంభించిపోయింది.ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ జీవరత్నం మాట్లాడుతూ..వరుసగా రెండో రోజు కూడా ఎన్నిక వాయిదా పడిన విషయాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.తదుపరి ఎన్నికల నిర్వహణ ఎప్పుడు ఉండాలి..?ఏ ప్రాతిపదికన జరగాలి..?అనే అంశాలపై ఎన్నికల కమిషన్ ఇచ్చే ఆదేశాల మేరకే ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.

### బలమైన బందోబస్తు మధ్య వాయిదా..

జిల్లా ఎస్‌పి డా.జి.జానకి షర్మిల పర్యవేక్షణలో భారీ భద్రత ఏర్పాటు చేసినప్పటికీ,రాజకీయ సమీకరణాల నేపథ్యంలో సభ్యుల గైర్హాజరీతో ఎన్నిక వాయిదా పడటం స్థానికంగా చర్చనీయాంశమైంది.తదుపరి నోటిఫికేషన్ వచ్చే వరకు ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయినట్లేనని అధికారులు పేర్కొన్నారు.